క్లుప్తంగా

గోశాల, నక్షత్ర వనం తనిఖీ



పక్షుల కోసం నీటి మూకలను ఏర్పాటు చేస్తున్న ఈఓ

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం గోశాల, నక్షత్ర వనాన్ని ఈవోఎస్వీ నాగేశ్వర రావు మంగళవారం తనిఖీ చేశారు. వేసవి నేపథ్యంలో పక్షుల దాహార్తిని తీర్చేందుకు మట్టి మూకలు ఏర్పాటు చేసి నీటిని నింపారు. అనంతరం కైలాస సదనం, గంగాసదనం అతిథి గృహాలను తనిఖీ చేశారు. భక్తులను అడిగి వసతులు వసతి వివరాలను తెలుసుకున్నారు. మెరుగైన సౌకర్యాలు అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆలయ అధికారులు మల్లికార్జునప్రసాద్, నూకరత్నం, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

12 మంది వలంటీర్లు రాజీనామా



కార్యదర్శికి రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

ఏర్పేడు: టీడీపీ అండ్ కో చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మండలంలోని మర్రిమంద సచివాలయ పరిధిలోని 12 మంది వలంటీర్లు మంగళవారం మూకుమ్మడి రాజీనామా చేశారు. హేమంత్ కుమార్, షబీనా, వాహిని, హిందు ప్రియ, ఉదయ్, శివకుమార్, వెంకటముని, వంశీ, గుర్రప్ప, రూప, భువనేశ్వరి, సునీల్ స్వచ్ఛందంగా తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి లతాశ్రీకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ టీడీపీ. జనసేన నాయకులు వలంటీర్ల సేవలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు మనస్తాపం చెంది రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డి, తిరుపతి ఎంపీగా డాక్టర్ మద్దిల గురుమూర్తి విజయం కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తామన్నారు. ఇంటింటికీ పథకాలను అందించిన వలంటీర్ల సేవలపై దిగుజారుడు వ్యాఖ్యలు చేసిన టీడీపీ,బీజేపీ కూటమికి ప్రజలే బుద్ధి చెప్పనున్నారని పేర్కొన్నారు.

రూ.10 వేలకు మించితే చెక్కు రూపంలో చెల్లించాలి



అవగాహన కల్పిస్తున్న ఆడిటింగ్ సిబ్బంది

సత్యవేడు: సత్యవేడు అసెంబ్లీ బరిలో ఉన్న అభ్యర్థులందరూ తప్పని సరిగా ఎన్నికల నిబంధనలు పాటించాలని సహాయ వ్యయ పరిశీలకుడు విశ్వనాథరాయలు అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్నికల వ్య య నమోదు రిజిస్టర్ నిర్వహణపై సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్, శా సన సభ నియోజకవర్గ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చును వారి రిజిస్టర్లతో సంబంధం లేకుండా ఎన్నికల సంఘం సూచించిన మార్గ దర్శకాల మేరకు తమ రిజిస్టర్లలో ప క్కాగా నమోదు చేస్తామన్నారు. రూ.10 వేలకు మించి ఉండే లావాదేవీలను చెక్కు రూపంలో లేదా డిజిటల్ రూపంలో చేయాలని ఆయా అభ్యర్థులకు స్పష్టం చేశారు. నామినేషన్ వేసినప్పటి నుంచి ఖర్చును లెక్కిస్తామని, ఎలాంటి సందేహాలున్నా చెబుతామన్నారు. వ్యయ ప రిశీలకుల టీం సభ్యులు కుమారస్వామి(సీనియర్ ఆడిటర్) ఉమాపతి, అశోక్‌కుమార్, వరుణ్ కుమార్, ఎన్నికల బరిలో ఉన్న 15 మంది అభ్యర్థుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

10 లోపు రేషన్ పంపిణీ చేయాలి



రేషన్ డీలర్లతో సమీక్షిస్తున్న తహసీల్దార్ ఉదయ భారతి

వరదయ్యపాళెం: రేషన్ సరుకుల పంపిణీ ప్రక్రియను మే 10వ తేదీ లోపు పూర్తి చేయాలని తహసీల్దార్ ఉదయ భారతి ఆదేశించారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లుతో ఆమె సమీక్షించారు. వేసవి రీత్యా ఉదయం 10గంటల లోపు, సాయంత్రం 4గంటల పైబడి ఇంటింటికీ సరుకులు పంపిణీ చేయాలని సూచించారు. అలాగే రేషన్ పంపిణీ వాహనాలను ఇతర పనులకు వినియోగించకూడదని ఆపరేటర్లను ఆదేశించారు. సమావేశంలో ఆర్‌ఐ వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఆదరించండి.. అండగా ఉంటా

- మరోసారి ఆదరిస్తే మరింత అభివృద్ధి
- బొజ్జల కుటుంబం 30 ఏళ్లు ప్రజలను పట్టించుకోలేదు
- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



ప్రచారంలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



మామండూరు ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

రేణిగుంట : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తనకు ఓటు వేసి మరోసారి ఆశీర్వదిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ కష్ట సుఖాల్లో తోడుగా ఉంటానని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో భాగంగా మంగళవారం రాత్రి రేణిగుంట మండలం మామండూరు గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 2024 సార్వత్రిక ఎన్నికల యుద్ధానికి సిద్ధమంటూ గ్రామంలో అడుగుపెట్టిన ఎమ్మెల్యేకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో ఘనస్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు రానున్న ఎన్నికల్లో మా సంక్షేమం కోసం అనునిత్యం శ్రమించే జగనన్ననే ముఖ్యమంత్రి చేసుకుంటామని, తామంతా జగనన్న వెంటే ఉన్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను 2019 ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో గెలిచినప్పటి నుంచి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉన్నానని తెలిపారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజలకు అండగా ఉంటూ సొంత నిధులు రూ.కోట్ల నిధులు వెచ్చించి అనేక సహాయ కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. దేశంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా సొంత నిధులతో ప్రజలకు సేవా కార్యక్రమాలు చేపట్టానని గుర్తుచేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా చిరు వ్యాపారాలు చేసుకునేందుకు తోపుడుబండ్లు అందజేసినట్లు తెలిపారు. మరో సారి ఆదరిస్తే మరింత అభివృద్ధికి శాయశక్తులా పనిచేస్తానన్నారు. రేణిగుంట మండల ఇన్‌చార్జిగా పవిత్రారెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, రేణిగుంట పట్టణం, మండల అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలను తన దృష్టికి తీసుకురాగా, వెంటనే ఆమోదించి పనులు చేసినట్లు తెలిపారు. మరోసారి తనను ఎమ్మెల్యే ఆదరిస్తే రేణిగుంట రూపురేఖలు మారేలా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. బొజ్జల కుటుంబం 30 ఏళ్ల పాలనలో శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ఎన్నికల్లో గెలిచిన వెంటనే వారు హైదరాబాద్‌కు వెళ్లి పోయేవారని, మళ్లీ ఎన్నికల సమయంలో ఇక్కడ తిష్ట వేయడం మామూలైందని, ఇవన్నీ ప్రజలు గుర్తించారని తెలిపారు. తాను స్థానికుడిగా ఇక్కడే ఉంటూ ప్రజలకు సేవ చేస్తానని పేర్కొన్నారు.

పల్లెముంగిటకే పాలన

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగనన్న అమలు చేసిన నవరత్నాలు పేరుతో అమలవుతున్న పథకాలను దేశంలో పలు రాష్ట్రాలు అమలు చేయాలని చూస్తున్నాయని తెలిపారు. వలంటీర్, సచివాలయ వ్య వస్థలను ప్రవేశపెట్టి పల్లెముంగిటకే పాలనను తీసుకువచ్చి గాంధీజీ కలలు కన్న స్వరాజ్యాన్ని తీసుకువచ్చారని తెలిపారు. పేదల సంక్షేమం కొనసాగాలన్నా, జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నా ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా గురుమూర్తికి రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు తిరుమలరెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ కల పాటి హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్యారాణి, పార్టీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, నా యకులు జువ్వల దయాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఆజిబాషా, ప్రసాద్, కావమ్మ, మురాద్ బాషా, రమేష్, సర్వల్లి, రాజా, బాలా, శ్రీను, ప్రసాద్, కృష్ణారెడ్డి, నెమలి పార్థసారథిరెడ్డి, గణేష్ రెడ్డి, గంగయ్య, మన్యం శ్రీనివాసులురెడ్డి, ప్రకాష్, మునిశేఖర్, గిరి, దిలీప్, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న పేదల అభ్యున్నతి



ఆలత్తూరులో కరపత్రాలతో ప్రచారం చేస్తున్న నూకతోటి రాజేష్

- సంక్షేమ పాలన కోసం వైఎస్సార్ సీపీని ఆదరించండి
- ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్



ఆలత్తూరులో కంకణాలు కడుతున్న మహిళలు

బుచ్చినాయుడుకండ్రిగ: 'రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల అభ్యున్నతి కోసమే ప్రతి అడుగు వేశారు..పేదరికం లేని నవ్యాంధ్ర నిర్మాణానికి మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉంది' అని వైఎస్సార్ సీపీ సత్యవేడు నియోజక అభ్యర్థి నూకతోటి రాజేష్ అన్నారు. మంగళవారం మండలంలోని ఆలత్తూరు, పీవీకండ్రిగ, పుత్తేరి, పల్లమాల, కొత్తపాళెం, పార్లపల్లి, టీబీపురం పంచాయతీల్లో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తొలుత ఆలత్తూరులో శ్రీఅంకాళమ్మ దేవత ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రచారం ప్రారంభించారు. ఆయనకు అడుగడుగునా హారతులు పడుతూ, పూలవర్షం కురిపిస్తూ ప్రజలు స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఇంటింటికీ వెళ్లి నవరత్నాల కరపత్రాలను అందజేసి ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సేవకుడిగా వచ్చా.. తనను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి అడుగు ప్రజా సంక్షేమం కోసం ముందుకు సాగిందని, ఇలాంటి సంక్షేమ పాలన మళ్లీ కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ప్రజలందరూ ఆశీర్వదించాలని తెలిపారు. మీకు సేవ చేసేందుకే వచ్చానని, తనను, తిరుపతి పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గురుమూర్తిని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని కోరారు. టీడీపీకి మేనిఫెస్టోను అమలు చేసిన చేసిన చరిత్ర ఎప్పుడు లేదని, అధికారం కోసం చెప్పడం తర్వాత మోసం చేయడం టీడీపీ నేత చంద్రబాబు నైజమని విమర్శించారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ సత్యవేడు నియోజకవర్గ కన్వీనర్ వేలూరు రాకేష్, పార్టీ సీనియర్ నేతలు అరణిసుధాకర్‌రెడ్డి, మునిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ హరనాథరెడ్డి, ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు జొన్నల గోపాల్ రెడ్డి, మణినాయుడు, రవిరెడ్డి, గురు నాథం, జిల్లా మహిళ నేత బొర్రామాధవి, సురుటుపల్లె దేవస్థానం సభ్యుడు అజయ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్‌లు కోటమ్మ, రమణమ్మ, ఎంపీటీసీ సభ్యు లు బత్తల పుట్టయ్య, రవి, నాయకులు గురవయ్య, జయచంద్రనాయుడు, చంద్రారెడ్డి, నిరంజన్‌రెడ్డి, మునిరాజా, అమరలింగయ్య, కిరణ్‌యాదవ్, చెంచమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న అంటే ఓ నమ్మకం..భరోసా



వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ మాజీ సర్పంచ్ దుర్గాప్రసాద్

ఏర్పేడు: ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అంటే ప్రజలకు ఓ నమ్మకం, ఓ భరోసా అని వైఎస్సార్ సీపీ మండల ఇన్‌ఛార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, పార్టీ మండల నాయకులు అన్నారు. మంగళవారం మండలంలోని ఎండీపుత్తూరు, బీసీ కాలనీ, అరుంధతీవాడ, ఎస్సీ, ఎస్టీ కాలనీలో మేము సిద్ధం- మా బూత్ సిద్ధం ఎన్నికల ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలంలో ప్రజలకు మరింత మెరుగైన పాలన కోసం వైఎస్సార్ సీపీని గెలిపించుకోవాలన్నారు. టీడీపీ,జనసేన,బీజేపీ కూటమి ప్రజలను మోసం చేసేందుకు అమలుకు సాధ్యంకాని హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారని, ప్రజలు అప్రమత్తతతో ఉండి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు.

టీడీపీ మాజీ సర్పంచ్ వైఎస్సార్ సీపీలోకి..

మండలంలోని ముసలిపేడు టీడీపీ మాజీ సర్పంచ్ దుర్గాప్రసాద్ వైఎస్సార్ సీపీలో చేరారు. మంగళవారం మండలంలోని ఎండీపుత్తూరులో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఆయనకు వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు దుర్గాప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, సర్పంచ్ మోహనప్రియ, కో-ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సింగిల్ విండో అధ్యక్షుడు జనార్దన్ యాదవ్, మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శివయ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ కరీముల్లా, నాయకులు గంగయ్య యాదవ్, గురునాథం, కేశవులురెడ్డి, మురగయ్య, శేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాంబత్తెయ్య, రాజులపాలెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రాజేష్ ఎన్నికల ప్రచారం

వరదయ్యపాళెం: వరదయ్యపాళెం మేజర్ పంచాయతీలో బుధవారం వైఎస్సార్‌సీపీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని పార్టీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటలకు వడ్డిపాళెంలో ప్రచారం ప్రారంభమ వుతుందన్నారు. శాటిలైట్‌కాలనీ, అరుంధతివాడ, దళితవాడ, గోపాలరావుకాలనీ, బీసీకాలనీ, వరదయ్యపాళెం టౌన్, గోవర్ధనపురం గ్రామాల్లో ప్రచారం చేస్తారని పేర్కొన్నారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పింఛన్ సొమ్ము బ్యాంకు ఖాతాల్లో జమ

వరదయ్యపాళెం: మే నెల సామాజిక పింఛన్‌ను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తున్నట్లు ఎంపీడీఓ చంద్రశేఖర్ తెలిపారు. పింఛన్ల పంపిణీపై సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీఓ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి నేపథ్యంలో మండలంలోని 75శాతం మంది పింఛన్ లబ్ధిదారుల ఆధార్ లింక్ అయిన బ్యాంకు ఖాతాల్లోకి పింఛన్ నగదు జమ చేస్తామని తెలిపారు. దివ్యాంగులకు, బెడ్ రెస్ట్‌లో ఉన్న వారికి, బ్యాంకు అకౌంట్ లేని వారికి సచివాలయ సిబ్బంది వారి ఇంటి వద్దకే వెళ్లి నగదు పంపిణీ చేస్తారని చెప్పారు. పింఛన్‌దారులెవరూ పింఛన్ సొమ్ము కోసం సచివాలయాల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని సూచించారు.

సేవ చేసే వారినే ఆదరించండి



10వ వార్డులో ప్రచారం చేస్తున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి

శ్రీకాళహస్తి: లోకల్ ముద్దు, నాన్ లోకల్ వద్దని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూద న్‌రెడ్డి సతీమణి శ్రీవాణిరెడ్డి అన్నారు. మంగళవారం ఆమె మున్సిపల్ పరిధిలోని 10వ వార్డుల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఆమె మాట్లాడుతూ బియ్యపు మధుసూదన్‌రెడ్డి గెలిచినప్పటి నుంచి నిత్యం ప్రజల్లోనే ఉంటున్నారన్నారు. కరోనా కష్టకాలంలో కూడా ప్రాణాలకు తెగించి సేవ చేశారన్నారు. టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి ఎన్నికలకు ఆరు నెలల ముందు వచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఎన్నికలు అయిపోగానే హైదరాబాద్‌కు వెళ్లడం ఖాయమని తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉంటూ సేవ చేసే ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని మరోసారి ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీవైస్ చైర్మన్ మిద్దెల హరి, నాయకులు లక్కమనేని శ్రీకృష్ణ, కంఠా ఉదయ్, హరినాయుడు, కిరణ్, పాలమంగళం రవి, నాగరాజు, శ్రీనివాసులు, విజయకుమార్‌రెడ్డి, అస్లాం, ఆరీఫ్, గరికపాటి చంద్రశేఖర్, ప్రమీలమ్మ, దీపిక, సునీత, మాధవి లీలావతి, నరసింహులు, సుందరరామిరెడ్డి, ఆయూబ్, వల్లెమ్మ, నాగరాజు, రాజేంద్ర, శ్రీహరి, పరమేశ్వరయ్య, పత్తి దాము, బాలాజీ, సలీం, గంగాధరం, విజయశేఖర్, కామయ్య, బత్తెయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే 11వ వార్డులో కూడా శ్రీవాణి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి బియ్యపు మధుసూదన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈకార్య క్రమంలో కలివేల కిరణ్, మెహబూబ్‌బాషా, మాలతి, ఖయూమ్, కోదండం, చాంద్‌బాషా, జకీర్, కేశవయ్య, చాందిని, జాషువా, బ్రహ్మయ్య, షకీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

34వార్డులో పవిత్రారెడ్డి ప్రచారం

ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె, వైఎస్సార్ సీపీ తొట్టంబేడు ఇన్‌చార్జ్ పవిత్రారెడ్డి పట్టణంలోని 34వ వార్డులో ఎన్నికల ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల కుటుంబ పాలనలో 30 సంవత్సరాల్లో చేయలేని అభివృద్ధిని కేవలం 5 సంవత్సరాల్లో బియ్యపు మధుసూదన్‌రెడ్డి చేసి చూపించారన్నారు. శ్రీకాళహస్తిలో నాలుగు మాడవీధుల్లో భూగర్భ విద్యుత్, కైలాసథామం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలోనే స్వర్ణముఖి నది సుందీకరణ పనులుకూడా ప్రారంభం అవుతాయన్నారు. మరోసారి బియ్యపు మధుసూదన్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అర్కాడు శంకర్, రత్నంరెడ్డి, వెంకటముని, బాబు, మునిరామ, నాగేంద్రరెడ్డి, లక్ష్మీపతిరెడ్డి, మునికృష్ణ, చింతామణి పాండు, పురుషోత్తంగౌడ్, బుజ్జిరెడ్డి, జయగోపాల్, మల్లికార్జున్‌గౌడ్, మున్నా రాయల్, రవి, తలప దామోదర్ రెడ్డి, మురళీ, శ్రీరాములుగౌడ్, మమతమ్మ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు కూడా ప్రచారం నిర్వహించారు. నాయకులు హరి, బాబు, సుధాకర్, కృష్ణ, మునిరామయ్య, నారాయణస్వామి, కిషోర్, సుధ, దినేష్,కార్తీక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు





ఇంటింటి ప్రచారంలో బియ్యపు శ్రీవాణిరెడ్డి, నాయకులు, 34 వార్డు ప్రచారంలో పవిత్రారెడ్డి

వైఎస్సార్ సీపీతోనే ముస్లింల సంక్షేమం



ఇంటింటి ప్రచారంలో అంజూరు శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ముస్లిం మైనారిటీల సంక్షేమం సాధ్యమైందని, ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ కావాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. మంగళవారం 16, 17వ వార్డుల పరిధిలో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ముస్లింలను గుర్తించి నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించినట్లు తెలిపారు. దాన్ని ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ప్రతి ముస్లిం కుటుంబానికి మేనమామ సాంగ్యం అందించారన్నారు. ముస్లింలు మరోసారి బియ్యపు మధుసూదన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో షేక్ సిరాజ్ బాషా, గోరా, ఫజల్, మీర్జా, సాయిబ్, షఫీ, నజీర్, జుమ్మేషా, కొండూరు నరసింహులు, పగడాల రాజు, పీఎం చంద్ర, కంఠ ఉదయ్, శరవణ, గఫూర్, హరినాథ్, మాధవయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



బత్తెయ్య (ఫైల్)

శ్రీకాళహస్తి : ఏప్రిల్ 21న జీకేపల్లె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బత్తెయ్య(43) మంగళవారం మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని కాపుగున్నేరికి చెందిన నాగమల్లి బత్తెయ్య(43) రాచగున్నేరి సమీపంలోని ఎల క్ట్రోస్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఏప్రిల్ 21న సొంతపనులపై పుల్లారెడ్డి కండ్రిగకు మాతయ్యతో కలిసి వెంకటగిరి వెళా డు. తిరిగి ద్విచక్ర వాహనంపై కాపుగున్నేరి వస్తుండగా ఈశ్వరయ్య కాలనీ సమీపంలోని జీకేపల్లె క్రాస్ రోడ్డు వద్ద ఎదురుగా ఓ వాహనం అడ్డురావడంతో అదుపుతప్పి ద్విచక్ర వాహనం బోల్తాపడింది. ఈ ఘటనలో మాతయ్య స్వల్పంగా, బత్తెయ్య తీవ్రంగా గాయపడ్డాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. యజమాని మృతితో ఆ కుటుంబం తల్లడిల్లడం స్థానికులను కలచి వేసింది.

కండలేరులో 7.285 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో మంగళవారం నాటికి 7.285 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 210 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 110 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

దౌర్జన్యం చేస్తున్నారని సంత వ్యాపారుల ధర్నా



ధర్నా చేస్తున్న చిరు వ్యాపారులు, రైతులు

నారాయణవనం: మండల కేంద్రంలో వారపు సంత చిరువ్యాపారులు, రైతులు మంగళవారం ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ సంత వేలందారుడు మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ, నిర్ణయించిన గేటు ధర కంటే అధికంగా వసూలు చేస్తున్నారని, అడిగితే దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మంగళవారం నిర్వహించే సంత వేలం పాటను కీళగరానికి చెందిన రో సుబాబు ఈఏడాది రూ.11 లక్షలకు పాడుకున్నాడని, నిబంధల మేర మేరకే గేటు వసూలు చేయాలని పంచాయతీ అధికారులు బోర్డులను ఏర్పాటు చేశారన్నారు. అయితే వేలందారుడు రూ.30 వసూలు చేయాల్సి ఉండగా, 100 నుంచి 300 వసూలు చేస్తున్నట్లు వ్యాపారులు పేర్కొన్నారు. సౌకర్యాలు కూడా కల్పించడం లేదని తెలిపారు. పలు మార్లు గ్రామ పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వ్యాపారులతో చర్చించారు. చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్న విరమించారు. ఈవో షణ్ముగం మాట్లాడుతూ వేలందారునితో చర్చించి, చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జగనన్న పథకాలను జనంలోకి తీసుకెళ్లాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ దివాకర్‌రెడ్డి

నారాయణవనం: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని, మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్, తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని మంచి మెజారిటీ వచ్చేలా పనిచేద్దామని పార్టీ మండల కన్వీనర్ సొరకాయలు, ఎంపీపీ దివాకర్ రెడ్డి సూచించారు. నారాయణవనం-2 సచివాలయ పరిధిలో మంగళవారం సాయంత్రం వైస్ సర్పంచ్ టీడీ పద్మావతీ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసార్థులు, పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ ఐదేళ్లలో సీఎం జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిన ఫలాలను ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని అన్నారు. చంద్రబాబు అడ్డుకోవడంతో ఆగిపోయిన వలంటీర్ల సేవలతో పడుతున్న కష్టాలను తెలియజేయాలని తెలిపారు. మెరుగులు దిద్దిన పార్టీ మేనిఫెస్టోను వివరించాలన్నారు. జగనన్న నవరత్నాలకు, పసలేని టీడీపీ హామీల మధ్య తేడాను తెలియజేయాలని పేర్కొన్నారు. విద్యా సంస్థల అధినేత, యువ నాయకుడు కిరణ్ మాట్లాడుతూ ఎన్నికల్లో టీడీపీ బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. సమాచారం అందిన మరు క్షణమే అండగా నిలిచి, న్యాయ పరంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటామని తెలిపారు. నారాయణవనం మండలం నుంచి అత్యధిక మెజారిటీ తీసుకురావాలని పిలుపునిచ్చారు. నాయకులు సాయిరవి, దొరైరాజ్, సొరకాయలు, మోహన్, హేమచంద్రారెడ్డి, విజయసారథి, మురళి, రాజేష్, మణి, మునస్వామిరెడ్డి, అశోక్, పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.